క్లుప్తంగా

300 మందికి వైద్య పరీక్షలు



రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

మారేడుమిల్లి : ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక సత్యసాయి కమ్యూనిటీ హాల్ వద్ద ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రాజమహేంద్రవరానికి చెందిన డాక్టర్లు జి.రామారావు, కస్తూరి సుబ్రహ్మణ్యం సుమారు 300 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి, మందుల పంపిణీ చేశారు. రోగులకు రాగిజావ అందజేశారు.

గ్రామాల్లో పోలీసుల కవాతు



గంగవరంలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది

గంగవరం: రానున్న ఎన్నికల నేపథ్యంలో మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని భద్రత చర్యలు తీసుకున్నట్టు ఎస్‌ఐ బి.రామకృష్ణ అన్నారు. మండలంలోని గంగవరం, నెల్లిపూడి, పిడతమామిడి, మొల్లేరు గ్రామాల్లో ఎస్‌ఐ రామకృష్ణ ఆధ్వర్యంలో సీఆర్‌పీఎఫ్ భద్రతా సిబ్బంది కవాతు నిర్వహించారు. ఏఎస్‌ఐ రజాక్, పీసీలు వీరబాబు, శ్రీను, సీఆర్‌పీఎఫ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

భక్తులకు అన్నసమారాధన



ప్రసాదాన్ని స్వీకరిస్తున్న భక్తులు

గంగవరం : స్థానిక రామాలయంలో నవమి ఉత్సవాల సందర్భంగా ఆదివారం మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక యువకులు మడకం వెంకటరమణ, అనిల్,ప్రసాద్, గోపి, చక్రి,శ్రీరామ్, సాయి, రమేష్, వీవో లీడర్ రమణమ్మ, అర్చకులు శేషాచార్యులు తదితరులు సేవలందించారు.

వైఎస్సార్‌సీపీ నేతల పరామర్శ



నగేష్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, నాయకులు

అరకులోయ రూరల్: మండలంలో ఇరగాయి పంచాయతీ సర్పంచ్ మాదల బుటికి భర్త మాదల నగేష్ గత కొది రోజుల నుంచి అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఇంటివద్దనే విశ్రాంతి తీసుకుంటున్నారు. సమాచారం తెలుసుకున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి నగేష్‌ను ఆదివారం పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యంపై మరింత జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎటువంటి అవసరం ఉన్నా తనను సంప్రదించాలని కోరారు. పార్టీ యువజన విభాగ జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రమేష్, మండల కన్వీనర్ సంపత్ కుమార్, నాయకులు రామారావు, సుందర్ రావు, జగన్, తదితరులు పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం



పట్టుబడిన మద్యం సీసాలు

రంపచోడవరం: వై రామవరం మండల పరిధిలో బోడ్డుమామిడి గ్రామంలో ఎస్‌ఐ అబ్దుల్ అలీం ఆధ్వర్యంలో ఆకస్మిక దాడులు నిర్వహించి ఇతర రాష్ట్రాలకు చెందిన మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఈబీ సీఐ ఎస్ ఇంద్రజిత్ తెలిపారు. ఈ దాడుల్లో 145 సీసాలు మద్యం, 24.5లీటర్లు బీర్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ కేసులో ఒక వ్యక్తిని అదుపులో తీసుకున్నట్టు తెలిపారు.

డెవలప్‌మెంట్ వాచ్



నాడు-నేడు ద్వారా రూ.43 లక్షలతో అరకులోయ మాదగడలో పీహెచ్‌సీని అభివృద్ధి చేశారు. ఈ పీహెచ్‌సీ ద్వారా పది గ్రామాలకు చెందిన సుమారు 5వేల మందికి సేవలందుతున్నాయి.



నాడు -నేడు ద్వారా రూ.45లక్షలతో తాజంగి పీహెచ్‌సీని అభివృద్ధి చేశారు. ఈ పీహెచ్‌సీ ద్వారా అయిదు గ్రామాల ప్రజలు వైద్య సేవలు పొందుతున్నారు.



నాడు-నేడు ద్వారా రూ.45లక్షలతో జీకే వీధి పీహెచ్‌సీని అభివృద్ధి చేశారు. ఈ పీహెచ్‌సీ ద్వారా ఆరు గ్రామాలకు చెందిన సుమారు 5వేల మందికి వైద్య సేవలందుతున్నాయి.

ఆస్పత్రులు.. ఆహా!



రంపచోడవరం మండలంలోని సీతపల్లిలో పీహెచ్‌సీని రూ.1.51కోట్లతో అభివృద్ధి చేశారు. ఈ పీహెచ్‌సీ ద్వారా ఐదు గ్రామాలకు చెందిన సుమారు 3వేల మందికి సేవలందుతున్నాయి.



నాడు -నేడు ద్వారా రూ.45లక్షలతో అనంతగిరి పీహెచ్‌సీని అభివృద్ధి చేశారు. ఈ పీహెచ్‌సీ ద్వారా ఏడు పంచాయతీలకు చెందిన సుమారు 3వేల మంది వైద్య సేవలు పొందుతున్నారు.

పాడేరు/అనంతగిరి/రంపచోడవరం/: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేసింది. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో గిరిజనులకు ప్రాథమిక వైద్యం అందని ద్రాక్షగానే ఉండేది. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల్లో కనీస సౌకర్యాలు ఉండేవి కావు. సిబ్బంది కొరత తీవ్రంగా ఉండేది. వారానికి ఒకరోజు మాత్రమే ఆస్పత్రులు తెరుచుకునే పరిస్థితి ఇండేది..వైద్యం కోసం గత్యంతరం లేక గిరిజనులు అప్పులు చేసుకొని ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించే వారు.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాల రూపురేఖలు, పరిస్థితుల పూర్తిగా మార్చేశారు. నాడు-నేడు ద్వారా కోట్లాది రూపాయలు వెచ్చించి పీహెచ్‌సీలో సకల సౌకర్యాలు కల్పించారు. పీహెచ్‌సీలకు జీవం పోశారు.భవనాలను అత్యాధునిక హంగులతో తీర్చిదిద్దారు. ఒక్కో ఆస్పత్రిలో ఇద్దరేసి వైద్యులను నియమించారు. సిబ్బంది కొరత లేకుండా పూర్తి స్థాయిలో సిబ్బందిని నియమించారు. ఆస్పత్రుల్లో మందులు కొరత లేకుండా చూస్తున్నారు. ప్రస్తుతం ఆస్పత్రుల్లో గిరిజనులకు 24 గంటల పాటు వైద్య సేవలు అందుతున్నాయి. ఆస్పత్రుల్లో సౌకర్యాల కల్పన, అందుతున్న వైద్య సేవలపై గిరిజనులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికి గిరిజనులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.



నాడు-నేడు ద్వారా రూ.1.50కోట్లతో ఎటపాక పీహెచ్‌సీని అభివృద్ధి చేశారు. సుమారు ఆరు గ్రామాలకు వెద్య సేవలందుతున్నాయి.

సిరులు కురిపిస్తున్న వైట్ బర్లీ పొగాకు

- పెరుగుతున్న ధరలు
- ఆనందంలో రైతులు



దోనెలపాలెంలో వైట్‌బర్లీ పొగాకు పంట

రాజవొమ్మంగి: మండల కేంద్రంతో పాటు పరిసరాల్లో వేసవి పంటగా సాగవుతున్న వైట్ బర్లీ పొగాకు రైతులకు లాభాలలు తెచ్చిపెడుతోంది. ఏజెన్సీ బర్లీగా పేరున్న ఈ పంటకు అంతర్జాతీయంగా మంచి డిమాండ్ ఉంది. దీంతో ఈ ఏడాది ధర కూడా పెరిగినట్టు రైతులు చెబుతున్నారు. గతంలో క్వింటా ధర రూ. 9వేలు ఉండగా ప్రస్తుతం రూ.15వేల వరకు పలుకుతుందని చెబుతున్నారు. అల్లూరి జిల్లాలోని రాజవొమ్మంగి, కొయ్యూరు మండలాల పరిసరాల్లో సుమారు వెయ్యి ఎకరాల్లో ఈ పంట సాగవుతుండగా రైతులు ఎకరా నేలలో 10 క్వింటాళ్ల పైబడి దిగుబడిని సాధిస్తున్నారు. ఖర్చులు పోను ఎకరాకు లక్ష రూపాయల వరకు నికరాదాయం వస్తోందని రైతులు చెబుతున్నారు. మిగిలిన పంటల కన్నా ఈ పంట సాగు లాభదాయకంగా ఉందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్‌లో పండించిన పొగాకు మార్కెట్‌లో ఇప్పటికే పూర్తిగా అమ్ముడు పోగా ప్రస్తుతం వేసవి పంటను విరివిగా సాగు చేస్తున్నారు. త్వరలో కొనుగోలు కూడా ప్రారంభం కానుంది.

హోరెత్తిన వైఎస్సార్‌సీపీ ప్రచారం



సుజనకోటలో ప్రచారం చేస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు పద్మారావు, సర్పంచ్ రమేష్, ఎంపీటీసీ సుబ్బలక్ష్మి, నేతలు



సీతగుంటలో గ్రామస్తులకు మేనిఫెస్టోను వివరిస్తున్న పార్టీ నాయకులు



చింతూరు మండలం పేగ గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ మురళీ, ఎంపీపీ అమల, వైఎస్ ఎంపీపీలు సుధాకర్, అర్జున్, నాయకులు

సీలేరు: జికెవీధి మండలం దారకొండలో ఆదివారం వారపు సంతలో వైఎస్సార్‌సీపీ ప్రచారం జోరుగా జరిగింది. ఇందులో భాగంగా వైఎస్సార్‌సీపీ పాడేరు అసెంబ్లీ అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు ఇంటింటికి వెళ్లి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, ఏజెన్సీలో జరిగిన అభివృద్ధి, పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రి చేద్దామని పిలుపునిచ్చారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్ర రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తారన్నారు. జగనన్న దయతో పార్టీలో అడుగుపెట్టి ఎమ్మెల్యేగా గెలిచి డబ్బులకు ఆశపడి టీడీపీలోకి చేరిన గిడ్డి ఈశ్వరి మళ్లీ ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమయ్యారని , ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తున్నారని, ఆమెను ఎవరూ నమ్మొద్దని తెలిపారు.అందరూ కలిసికట్టుగా పనిచేసి వైఎస్సార్‌సీపీని గెలిపిస్తే గిరిజన గ్రామాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి డాక్టర్ తనూజారాణి, పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపించాలని గ్రామస్తులను కోరారు. సర్పంచ్‌లు,ఎంపిటిసిలు మండల నాయకులు పాల్గొన్నారు.

హుకుంపేట: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు గిరిజనులకు ఎంతో మేలు చేశాయని అరకు అసెంబ్లీ అభ్యర్థి రేగం మత్స్యలింగం అన్నారు. మండలంలోని కొంతిలి పంచాయితీ కేంద్రంలో ఆయన ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలు, ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకొని మరింత అభివృద్ధి, సంక్షేమం పొందుదామని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి డాక్టర్ తనూజారాణి, అరకు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపించాలని కోరారు. మండల పార్టీ అధ్యక్షుడు గెమ్మెలి కొండబాబు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి రామకృష్ణ, సర్పంచ్‌లు రేగం రమేష్, మాజీ జెడ్పీటీసీ కొర్ర కాసులమ్మ, నాయకులు జన్ని సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు/పెదబయలు: జిల్లాలోని అరకు నియోజకవర్గంలోని ముంచంగిపుట్టు, పెదబయలు మండలాల్లో ఆదివారం వైఎస్సార్‌సీపీ నాయకులు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు మాట్లాడుతూ సీఎం జగనన్న పాలనలోనే మన్య ప్రాంతాభివృద్ధి జరిగిందన్నారు. కోట్లాది రూపాయలతో శివారు గ్రామాల్లోనూ మౌలిక సదుపాయాలను కల్పించిందన్నారు. వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి డాక్టర్ తనూజారాణి, అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగంను భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను అభ్యర్థించారు. ముంచంగిపుట్టు మండలంలో జరిగిన ప్రచారంలో మండల పార్టీ అధ్యక్షులు పాంగి పద్మారావు, ఎంపీపీ సీతమ్మ, మండల సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు రమేష్, వైస్ ఎంపీపీ భాగ్యవతి, సర్పంచు మిల్కి, ఎంపీటీసీలు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు. పెదబయలు మండలంలోని జామిగుడ, సీతగుంట పంచాయతీల్లోని గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో నాయకులు గంపరాయి సూరయ్య, సందడి కొండబాబు, వార్డు సభ్యులు హేమావతి.రూడ లక్ష్మణరావు, రాజ్, పూర్ణయ్య, ప్రసాద్, శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు/చింతపల్లి రూరల్: పాడేరు నియోజకవర్గంలోని కొయ్యూరు, చింతపల్లి మండలాల్లోని గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు ఆదివారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, నేతలు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాలకు పారదర్శకంగా సంక్షేమ పథకాలు చేరాయన్నారు. మన్యంలో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాయన్నారు. జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకొని మరింత సంక్షేమం, అభివృద్ధి సాధిద్దామని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి డాక్టర్ తనూజారాణి, పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశేశ్వరరాజును అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కొయ్యూరు మండలంలో జరిగిన ప్రచారంలో ఎంపీపీ బడుగు రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు జల్లి బాబులు, జెడ్పీటీసీ సభ్యుడు వార నూకరాజు, చింతపల్లి ఏఎంసీ చైర్మన్ రాజులమ్మ, వైస్ ఎంపీపీలు అప్పన వెంకటరమణ, అంబటి నూకాలు, సచివాలయ కన్వీనర్ సుధాకర్, జిల్లా కార్యదర్శి గాడి సత్యనారాయణ, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రేగటి మునిలినాయుడు, ఎంపీటీసీ సభ్యులు అప్పారావు, సడ్డా మల్లేశ్వరి, సర్పంచ్‌లు పాట్టిక భవానీ, రావుల వెంకటలక్ష్మి,, మహిళా విభాగ నాయకురాలు సడ్డా సావిత్రి, సోషల్ మిడియా కన్వీనర్ అచ్చిరాజు, రాజుబాబు, శేఖర్, లాలం శేఖర్, గోకిరి చిన్నారావు , ఎగ్జిక్యూటివ్ సభ్యులు రీమెల గంగాధర్, నీలాపు సూరిబాబు, సురేష్ పట్నాయక్,తదీతరులు పాల్గొన్నారు. చింతపల్లి మండలంలో బలపం, చైడుపల్లి, చింతపల్లి -1, బూసులుకోట, గోందిపాకలు, మాడెంబంద, గున్నమామిడి, ఉసిరిపుట్టు, జంగంపాడు, పాతమాడెం గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు దురియా పుష్పలత, వైస్ ఎంపీపీ సాగిన వెంగళరావు, సర్పంచ్ రమణమ్మ, కొర్ర రమేష్ నాయుడు, గెమ్మిల లలిత, ట్రైకార్ డైరెక్టర్ సుర్ల లోవరాజు, ఎంపీటీసీ మోహన్‌రావు, పోట్టిక లోవ, మీనాకుమారి, మాజీ వైస్ ఎంపీపీ బూసరి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

కూనవరం/చింతూరు/గంగవరం/మోతుగూడెం: రంపచోడవరం నియోజకవర్గంలోని కూనవరం, చింతూరు, గంగవరం, మోతుగూడెం ప్రాంతాల్లో ఆదివారం వైఎస్సార్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో విస్తృతంతా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పేదల జీవితాల్లో వెలుగులు నిండాయన్నారు. పేదల ఆర్థికాభివృద్ధి జరిగిందన్నారు. వైఎస్సార్‌సీపీకి అండగా నిలిచి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి డాక్టర్ తనూజారాణి, ఎమ్మెల్యే అభ్యర్థి నాగులపల్లి ధనలక్ష్మిని గెలిపించాలని అభ్యర్థించారు. కూవనరంల మండలంలోని టేకులబోరు, కూనవరం, కాచవరం, పోచవరం గ్రామాల్లో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఎంపీపీ పాయం రంగమ్మ, జెడ్పీటీసీ గుజ్జా విజయ, జేసీఎస్ ఇన్‌చార్జి ఆవుల మరియాదాస్, కన్వీనర్ ఆలూరి కోటేశ్వరరావు, ఆరెకటిక రాష్ట్ర డైరెక్టర్ అరవా వెంకట రామారావు, మాజీ వైఎస్ ఎంపీపీ గుజ్జా బాబు, సొసైటీ అధ్యక్షుడు కొండలరావు, ఎంపీటీసీ గారపాటి వెంకటేశ్వరరావు, వెంకటరమణ, ఎలిపె రమేష్, వీరబాబు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. చింతూరు మండలంలో పేగ, సుకుమామిడి, ఉప్పనపల్లి, చల్లకవ్వం, పెదశీతనపల్లి, చిడుమూరు, చట్టి, చదలవాడ, రామన్నపాలెం, ముకునూరు, లచ్చిగూడెం, కొత్తూరు, నర్సింగపేట, తాటిలంక, నర్సింగపాడు, ఉప్పనపల్లి తదితర గ్రామాల్లో జరిగిన ప్రచారంలో జెడ్పీటీసీ చిచ్చడి మురళి, ఎంపీపీ సవలం అమల, వైస్ ఎంపీపీలు మేడేపల్లి సుధాకర్, యడమ అర్జున్, కో-ఆప్షన్ మెంబర్ ఎండీ అక్బర్‌అలీ, పార్టీ మండల కన్వీనర్ యగుమంటి రామలింగారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ కోట్ల కృష్ణ, పార్టీ యూత్ అధ్యక్షుడు మడివి రాజు, మైనార్టీసెల్ అధ్యక్షుడు ఎండీ జక్రియా, సీతారామయ్య, జయరాజు, రామారావు, రాంబాబు, పార్టీకి చెందిన ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

గంగవరం మండలంలోని జరిగిన ప్రచారంలో ఎంపీపీ పి.కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీలు గంగాదేవి, రామతులసి, డీసీసీబీ మాజీ డైరెక్టర్ వై.వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి బాబి, ఏడుకొండలు, మండల కన్వీనర్ అప్పలరాజు, మండల ఇన్‌చార్జి రఘునాథ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. మోతుగూడెంలో జరిగిన ప్రచారంలో సర్పంచ్ ఆకేటి సీత, నాయకులు కృష్ణ ,వేగిరాజా, శివరామకృష్ణ, పాపారావు మాస్టార్ యేసు తదితరులు పాల్గొన్నారు.



చైడుపల్లిలో ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ బాలయ్య, నేతలు



కాచవరంలో ప్రచారం నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు



మోతుగూడెంలో ఎన్నికల ప్రచారం



గంగవరం మండలం మర్రిపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



డౌనూరులో ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ నూకరాజు, పార్టీ శ్రేణులు



కొయ్యూరులో ప్రచారం చేస్తున్న ఎంపీపీ రమేష్, నేతలు



టేకులబోరులో ప్రచారం చేస్తున్న నాయకులు

గ్రామాల్లో ఎన్నికల ప్రచారం



ప్రచారం చేస్తున్న బీఎస్పీ నాయకులు

ముంచంగిపుట్టు/కొయ్యూరు: ముంచంగిపుట్టు మండలంలో గల కించాయిపుట్టు పంచాయతీలోని మినుములపుట్టు, ఏనుగురాయి పంచాయతీలో జంగంసరియా, మజ్జిగూడ గ్రామాల్లో బహుజన సమాజ్ వాదీ పార్టీ నాయకులు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఎస్పీ అరకు అసెంబ్లీ అభ్యర్థి లకే రాజారావు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. నాయకులు మాధవరావు, గజపతి, విశ్వనాథం, నర్సింగ్ పాల్గొన్నారు. కొయ్యూరు మండలంలోని సీపీఎం, టీడీపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఆధ్యాత్మికత అలవర్చుకోవాలి

రాంబిల్లి: ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని, తద్వారా పలు ప్రయోజనాలు పొందవచ్చని సమరసత సేవా ఫౌండేషన్ ప్రతినిధి అప్పారావు అన్నారు. కొత్తపేటలో ఆదివారం సమరసత సేవా ఫౌండేషన్ మండల కమిటీ సమావేశం జరిగింది. ఆలయాల్లో సామూహిక హారతి, భజనలు తదితర కార్యక్రమాలు చేపట్టాలని కమిటీ నిర్ణయించింది.

భగవద్గీతపై శిక్షణ తరగతులు ప్రారంభం



అవగాహన కల్పిస్తున్న కుమార్

మునగపాక: ప్రతి ఒక్కరూ భగవద్గీత పట్ల అవగాహన పెంచుకోవాలని ఆదినారాయణ స్వామి రాజయోగాశ్రమం మేనేజింగ్ ట్రస్టీ సుసుమ్న కుమార్ కోరారు. మండలంలోని తోటాడలో ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం భగవద్గీతపై శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. శిక్షణకు వచ్చిన వారిని మూడు బృందాలుగా విభజించి వారికి ఉచితంగా పుస్తకాలు అందజేశారు.

గ్రామాల్లో పింఛన్ల పంపిణీ

రాజవొమ్మంగి: మండలంలోని పింఛన్ల పంపిణీ కొనసాగుతోందని ఎంపీడీవో యాదగిరీశ్వరరావు తెలిపారు. మండల వ్యాప్తంగా ఈ నెల 1,145 మందికి పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు 1, 110 మందికి అందజేశామన్నారు. అన్ని ప్రాంతాల్లో అర్హులందరికీ పింఛన్ అందేలా చూస్తున్నామన్నారు.